క్లుప్తంగా

రేపటి నుంచి ఉర్సు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని గంగాయిపల్లిలోని సద్గురు ఓం ఫాజిల్‌నగర్ చిష్టి అప్పగారి ఆశ్రమ 41వ వార్షికోత్సవ ఉర్సు ఈ నెల 7 నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రతీ ఏటా ఉత్సవాల్లో భాగంగా ఈ సారి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆశ్రమ అప్పగారు నర్సింలు చిష్టి తెలిపారు. 7న గంధారాధన, గంధలేపనం, 8న దీపారాధన, ఖవ్వాలి, పుష్పాలంకరణ, 9న వేదాంత హారతి, ఖురాన్, ప్రసాద వితరణ చేస్తారని చెప్పారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు



వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా

శివ్వంపేట(నర్సాపూర్): గిరిజన తండాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. గురువారం మండల పరిధిలోని బిక్యా తండాలో రక్షిత వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న వేసవికాలం దృష్టిలో పెట్టుకొని మండలంలోని ప్రతి తండాకు మిషన్ భగీరథ నీరు సరఫరా జరిగేలా చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తండా వాసులు పాల్గొన్నారు.

'నర్సరీ పనులపై నిర్లక్ష్యం వహించొద్దు'



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసా

పెద్దశంకరంపేట(మెదక్): హరితహారంలో భాగంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న నర్సరీ పనులపై నిర్లక్ష్యం వహించవద్దని ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసా గ్రామ కార్యదర్శులకు, సర్పంచ్‌లకు సూచించారు. గురువారం మండల పరిధిలోని మల్కాపూర్‌లో నర్సరీ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామానికి అవసరమైన మొక్కలను పెంచాలని, హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రియాజుద్దీన్, సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, ఈజీఎస్ ఏపీఓ సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం సేకరణ



డీసీఎంలో లోడ్ చేస్తున్న బియ్యం బస్తాలు

రామాయంపేట(మెదక్): శబరిమలైలో అన్నదానం కోసం స్థానిక అయ్యప్ప స్వాములు 30 క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు. ఈమేరకు గురువారం గురుస్వామి, స్థానిక మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో సేకరించి పంపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పల్లె జితేందర్‌గౌడ్, మర్కు నగేశ్, దొమకొండ శ్రీనివాస్, పడాల శివకుమార్, రమేశ్, రాంకీ, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో ఎంపీపీ భాగ్యలక్ష్మి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్షయపాత్ర ద్వారా సరఫరా అవుతున్న మధ్యాహ్న భోజనం గురించి హెచ్‌ఎం విశ్వనాథంను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఎంఈఓ యాదగిరి ఉన్నారు.

జీవ ఎరువులపై అవగాహన



ఎరువుల గురించి వివరిస్తున్న యాదగిరి

చేగుంట(తూప్రాన్): వరి నారుకు జీవ ఎరువులను ఉపయోగించాలని నార్సింగి వ్యవసాయ అధికారి యాదగిరి అన్నారు. మండలంలోని సంకాపూర్ గ్రామంలో నారుమడులకు జీవన ఎరువులను ఉపయోగించే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. బ్యాక్టీరియాను కరిగించే జీవన ఎరువుల వాడకం గురించి రైతులకు వివరించారు. ఏఈఓ దివ్య, రైతులు కేశవులు, సంతోష్, యాదాగౌడ్, సురేశ్ తదితరులు ఉన్నారు.

నేడు బీజేపీ మండల సమావేశం

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేట మండల బీజేపీ సమావేశం గోమారంలోని ఓ ఫంక్షన్‌హాల్ శుక్రవారం సమావేశం నిర్వహిస్తారని బీజేపీ మండల అధ్యక్షుడు రవిగౌడ్ తెలిపారు. ఈ సమావేశానికి నర్సాపూర్ నియోజకవర్గ పాలక్ శ్రీశైలంగౌడ్ ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నట్లు, మండలంలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరు కావాలని కోరారు.

పంట మార్పిడి అంతంత మాత్రమే

- ఎక్కువగా వరి వైపు మొగ్గు చూపుతున్న రైతులు
- భూసారానికి తగ్గ సాగు తక్కువే
- కొంతవరకు ఫలించిన అధికారుల ప్రయత్నాలు



నాటేసేందుకు సిద్ధమవుతున్న తుకం

చిలప్‌చెడ్(నర్సాపూర్): రైతన్నలు ఎక్కువగా వరి వైపే మొగ్గు చుపుతూ మిగతా పంటల సాగుపైన దృష్టి సారించడం లేదు. అన్ని రకాల పంటలు సాగు చేసిన రైతులు ఎక్కువగా వరి సాగుపైనే దృష్టి సారిస్తున్నారు.

- తరుచూ రైతులు వరి సాగు చేయడం వల్ల భూసారం తగ్గి అధిక దిగుబడి మాట పక్కన ఉంచితే, మాములు దిగుబడి కూడా సాధించడం లేదు.
- చిలప్‌చెడ్ మండలంలో గత యాసంగిలో సీజన్‌లో సుమారుగా 6500 ఎకరాల వరకు వరి సాగు చేస్తే, ప్రస్తుత సీజన్లో 6000 ఎకరాల వరకు వరి సాగు చేస్తున్నట్లు అధికారుల అంచనా.
- మండల పరిధిలో ఎక్కువగా మంజీరా పరివాహక ప్రాంతం ఉండటంతో రైతులు వరి సాగునే ఇష్టపడుతున్నారు. మంజీరా పరివాహక ప్రాంతాల్లోని రైతులు గతంలో వరి సాగులో అధిక దిగుబడి సాధించేవారు. దాంతో వరి సాగునే ఇష్టపడుతున్నారు.
- చెరుకు, మొక్కజొన్న, చిరుధాన్యాలు తక్కువే. చెరుకు, మొక్కజొన్న, చిరుధాన్యాలు, కూరగాయాలకు కూడా సారవంతమైన నేలలు ఉన్నప్పటికీ వీటి సాగు తక్కువే.
- చెరుకు పంట సాగుకు సంవత్సర కాలం సాగు, సరైన రవాణా వ్యవస్థ, చుట్టూ పక్కల అందుబాటులో చక్కెర పరిశ్రమలు లేకపోవడంతో చెరుకు సాగు తగ్గించామని పలువురు రైతులు తెలిపారు.
- ప్రస్తుతం రైతులు వేసిన తుకాలు ఎదగకపోతే సంక్రాంతి తర్వాత పెసర, మినుములు సాగు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అధికారులు అంటున్నారు.
- గతంలో వ్యవసాయాధికారులు రైతుల పొలాలకు వెళ్లి వారి భూమి పరీక్ష చేయించి, వాటి ఫలితాలను కూడా రైతులకు అందించారు. రైతు తమ నేలకు ఉన్న సారాన్ని ఉపయోగించుకొని, వాటికి తగిన పంటలు వేయాలని, దాంతో రైతన్న వేసిన పంటకు అధిక దిగుబడి సాధించగలరని అధికారులు తెలిపిన రైతులు వారి మాటలను వినడం లేదు.

వరి వైపే మొగ్గు



చిన్నప్పటి నుంచి వ్యవసాయం అంటే తెలిసింది వరి సాగు మాత్రమే. దాంతో నాకున్న ఆరు ఎకరాల్లో ప్రస్తుతం నాలుగు ఎకరాలు వరి సాగు చేస్తున్నా. గత యాసంగి సీజన్‌లో సరైన సమయంలో నీటి వసతి లేక పోవడంతో కొంత వరకు నష్టపోయా. ప్రస్తుతం సాగు నీటి సౌకర్యం ఉండడంతో వరి సాగు చేస్తున్నా.

– గొట్టం గోవిందు, రైతు, చిలప్‌చెడ్

అవగాహన కల్పించాం



మండలంలోని అన్ని గ్రామాల రైతులకు పంట మార్పిడిపై అవగాహన కల్పించాం. నీటి వసరులు లేని రైతులకు ఆరుతడి పంట సాగు చేయాలని సూచించాం. భూసారాన్ని చూసుకొని నేలలో ఉన్న పోషకాలను వినియోగించుకొని వాటికి తగ్గ పంటలు సాగు చేయాలని రైతులకు సూచించాం. కొంతవరకు మా ప్రయత్నాలు ఫలించాయి. మండలంలోని రైతులు ఎక్కువగా వరి సాగుపై ఆసక్తి చూపుతున్నారు.

– బాల్‌రెడ్డి, ఏఓ

త్రీఫేస్ కరెంట్ అస్తవ్యస్తం



రాంపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్

అల్లాదుర్గం(మెదక్): రైతులకు అందిస్తున్న త్రీఫేస్ విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా ఉందని మండలంలోని రాంపూర్ రైతులు ఆరోపిస్తున్నారు. రోజుకు 12 గంటలే సరఫరా చేస్తున్న విద్యుత్ సరఫరాలో రోజుకు మూడు గంటలు అంతరాయం కలుగుతుందని వారు చెబుతున్నారు. సబ్‌స్టేషన్‌లపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో తరచు ఎల్‌సీ తీసుకోవడంతో ఇబ్బందులకు గురవుతున్నట్లు రైతులు, రైస్‌మిల్లు యాజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి నాట్లు వేస్తే ఇలాగే విద్యుత్ సరఫరా చేస్తే పంటలు ఎండిపోతాయని అంటున్నారు. ఇప్పటికైన అధికారులు విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామాల్లో ఇష్టరాజ్యంగా ఎల్‌సీ తీసుకోకుండా గురువారం నుంచి స్పష్టమైన ఆదేశాలు సిబ్బందికి ఇచ్చినట్లు అల్లాదుర్గం విద్యుత్ సబ్ ఇంజనీర్ నవాజ్ చెప్పారు. సాయంత్రం 4 గంటల తర్వాతనే ఎల్‌సీ ఇవ్వాలని సబ్‌స్టేషన్ సిబ్బందికి కచ్చితమైన ఆదేశాలు పై అధికారులు జారీ చేసినట్లు చెప్పారు. విద్యుత్ సరఫరాలో ఏలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

ఐఎంఎల్ డిపోలో కార్మికులను పెంచాలి



నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఇచ్చిన వినతి పత్రం పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

నర్సాపూర్: ఐఎంఎల్ డిపోలో అదనంగా హమాలీ కార్మికులను నియమించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కోరినట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చెప్పారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశానని మంత్రిని కలిసిన అనంతరం విలేకరులకు వివరించారు. కొల్చారం మండలంలోని చిన్న ఘనపూర్‌లోని ఐఎంఎల్ డిపోలో అదనంగా హమాలీ కార్మికులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని తాను కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని మదన్‌రెడ్డి వివరించారు.

వర్చువల్ సమావేశం విజయవంతం చేయాలి



బీజేపీ నాయకులతో మాట్లాడుతున్న అంజిరెడ్డి

చేగుంట(తూప్రాన్): బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డాతో బూత్ కమిటీ నాయకులకు జరిగే వర్చువల్ మీటింగ్ విజయవంతం చేయాలని దుబ్బాక నియోజకవర్గ పాలక్ ఇన్‌చార్జ్ అంజిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చందాయిపేట శక్తి కేంద్రంను సందర్శించిన అంజిరెడ్డి గ్రామ స్థాయి కమిటీ సభ్యులకు దిశనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం కోసం జాతీయ అధ్యక్షుడు నడ్డాతో వర్చువల్ సమావేశం ఈనెల 7న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చేగుంట మండల బూత్ కమిటీ బాధ్యులతో పాటు కార్యకర్తలు దౌల్తాబాద్‌లోని ఫంక్షన్‌హాల్‌కు హాజరు కావాలని తెలిపారు. వర్చువల్ మీటింగ్‌లో బూత్ కమిటీల సభ్యులు నేరుగా జేపీ నడ్డాతో మాట్లాడే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గణేశ్, నియోజకవర్గ కన్వీనర్ చారి, కోకన్వీనర్ గోవింద్, మండల శాఖ అధ్యక్షులు భూపాల్, సంతోష్‌రెడ్డి, రమ్య, శోభన్‌తో పాటు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మెదక్ డిపో మేనేజర్ రవిచంద్రన్



ఆర్టీసీ డిపో అధికారులకు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

కొల్చారం(నర్సాపూర్): ప్రయాణికుల సౌకర్యార్థం మెదక్ ఆర్టీసీ ఆధ్వర్యంలో తీసుకొస్తున్న సేవలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ డీవీఎం దైవాదీనం, డిపో మేనేజర్ రవిచంద్రన్ కోరారు. గురువారం మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి రాయితీలతో కూడిన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. లాభనష్టాలను చూడకుండా ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యంగా డిపో పనిచేస్తుందన్నారు. గతంలో తమ గ్రామం మీదుగా కొంగోడు వరకు బస్సు నడిచేదని, అది కాస్త రద్దు చేయడంతో 10 గ్రామాల ప్రజలతో పాటు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బస్సును తిరిగి పునరుద్ధరించాలంటూ వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన డీవీఎం బస్సు పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామంటూ గ్రామస్తులకు హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాణి, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, మాజీ సర్పంచ్‌లు యాదగౌడ్, యాదయ్య, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు కొల్చారంలో టీఎల్ఎం మేళా



మాట్లాడుతున్న ఎంఈఓ

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రం కొల్చారంలో ఈనెల 7 శనివారం బోధనోపకరణముల(టీఎల్‌ఎం) మేళా నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి నీలకంఠ గురువారం తెలిపారు. అంతకుముందు మేళాపై మండలంలోని పాఠశాల హెచ్‌ఎంలతో ఎంఈఓ సమావేశ మందిరంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 4:30 వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాల ఉపాధ్యాయులు విధిగా పాల్గొనాలని సూచించారు. ప్రతీ ఉపాధ్యాయుడు విషయానికి ఒక్కటి చొప్పున కనీసం నాలుగు ప్రదర్శనలను రూపొందించాలని, వాటికి సంబంధించి సమగ్ర వివరణ ఉండాలన్నారు. ఎంపికైన 20 ఉత్తమ ప్రదర్శనలను జిల్లా స్థాయిలో ప్రదర్శిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి నర్సింలు, సముదాయముల హెచ్‌ఎంలు ఖాజా అలీ, శ్రీనివాస్, ఆర్పీలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

8న పుత్ర కామేష్టి యాగం

నర్సాపూర్: తమ ఆశ్రమంలో ఈనెల 8న పుత్ర కామేష్టి యాగం నిర్వహిస్తున్నట్లు స్థానిక సువిజ్ఞాన ఆశ్రమ వ్యవస్థాపకుడు ఆచార్య సత్యవీర్ తెలిపారు. ఆదివారం పుష్యమి నక్షత్రాన్ని పురస్కరించుకొని యాగం చేపడుతున్నామని ఆయన చెప్పారు. యాగంలో పాల్గొన దలచిన దంపతులు తమ పేర్లను ముందుగా నమోదు చేయించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 92488 28666, 79817 50006 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

పండ్లు పంపిణీ

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని పిల్లుట్లకు చెందిన బండారి గంగాధర్ పెళ్లి రోజు సందర్భంగా గురువారం పండ్లు పంపిణీ చేశారు. శివ్వంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు, మగ్దుంపూర్‌లోని ఆశ్రమంలో గంగాధర్ దంపతులు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.

అర్చకులకు భోజన వసతి ఏర్పాటు

తూప్రాన్: సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం గుట్ట లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో ఉమ్మడి జిల్లాకు చెందిన 500 మంది అర్చకులకు ఈ నెల 6, 7 తేదీల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు దూప, దీప నైవేద్య జిల్లా అధ్యక్షుడు శలాక రాజేశ్వర్‌శర్మ, ఆత్రేయశర్మలు తెలిపారు. పరీక్ష అనంతరం నాచారంగుట్ట శ్రీరాఘవేంద్ర మఠంలో భోజనం వసతిని ఏర్పాటు చేస్తునట్లు చెప్పారు. సూదుర ప్రాంతాల నుంచి వస్తున్న అర్చకులకు రెండు రోజులు బస చేయడానికి తూప్రాన్‌లోని దేవి గార్డెన్‌లో బందం చంద్రంగుప్తా ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

సన్మానం



వైద్యులను సన్మానిస్తున్న ఆస్పత్రి సిబ్బంది

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం వెల్దుర్తిలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కొత్తగా విధుల్లో చేరిన డాక్టర్లు శిరీష, సౌజన్యలను సిబ్బంది సన్మానించారు. గురువారం రోజున ఇద్దరు డాక్టర్లు పీహెచ్‌సీలో గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి సిబ్బంది సహకారం అవసరమన్నారు. ఆస్పత్రిలో విధుల్లో చేరిన డాక్టర్లు శిరీష, సౌజన్యలను సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి హెచ్ ఈఓ ప్రదీప్‌తో పాటు ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు ఉన్నారు.

పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

అల్లాదుర్గం(మెదక్): ప్రభుత్వం పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు జనార్దన్ డిమాండ్ చేశారు. గురువారం అల్లాదుర్గంలో పీఆర్‌టీయూ 2023 సంవత్సర నూతన క్యాలండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం ధనుంజయ్య, పీఆర్‌టీయూ నాయకులు కిష్టయ్య, రంజానాయక్, సత్యనారాయణ, స్వప్న, నామ్య, లావణ్య, నాగరాజు పాల్గొన్నారు.

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా మల్లేశ్ యాదవ్



మల్లేశ యాదవ్‌ను సన్మానిస్తున్న నాయకులు

తూప్రాన్: జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఇటీవల ఎన్నికైన పట్టణంలోని పడాల్‌పల్లి గ్రామానికి చెందిన గండి మల్లేశ్ యాదవ్‌ను రామాయంపేటలోని మల్లికార్జున దేవాలయంలో గురువారం సన్మానించారు. ఈ సన్మాన సభకు ముఖ్య అతిథిగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీహరి యాదవ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఐలేశ్‌యాదవ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ ఐలేశ్ యాదవ్, మెదక్ జిల్లా యాదవ సంఘం ముఖ్య నాయకులు హాజరైనట్లు ఆయన తెలిపారు.

'తొలిమెట్టు'ను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎంఈఓ బుచ్చానాయక్

కౌడిపల్లి(నర్సాపూర్): తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈఓ బుచ్చానాయక్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మన ఊరు – మనబడి పనులను పరిశీలించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో తొలిమెట్టుపై సమావేశం నిర్వహించి, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీఎల్‌ఎంతో విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యబోధన చేయాలని తెలిపారు. ప్రతీ విద్యార్థికి కనీస సామర్థ్యాలు చదవడం, రాయడం, గుణితాలు రావాలని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతి రోజు లెసన్ ప్లాన్ రాసి విద్యాబోధన చేయాలని తెలిపారు. తరగతిలో వెనకబడిన విద్యార్థులతో గ్రూప్ ఏర్పాటు చేసి, ప్రత్యేక బోధన చేయాలని అన్నారు. మన ఊరు – మన బడి పనులు త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సర్వేశ్వర్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావ్ సీఆర్‌పీ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యాక్ ఆధ్వర్యంలో కార్మికులకు శిక్షణ



కార్మికులకు టీషర్ట్స్ పంపిణీ చేస్తున్న సర్పంచ్

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని అజ్జమర్రి గ్రామంలో న్యాక్(నేషనల్ అకడామి కన్‌స్ట్రక్షన్) ఆధ్వర్యంలో గురువారం కార్మికులకు నైపుణ్యత శిక్షణ కార్యక్రమం ప్రారంభించామని శిక్షకుడు డి. తారాసింగ్ అన్నారు. కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ పరశురాంరెడ్డి కార్మికులకు టీషర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తారాసింగ్ మాట్లాడుతూ... ఈ శిక్షణకు తప్పనిసరిగా బీఓసీడబ్ల్యూడబ్ల్యూ (బిల్డింగ్ అథర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ వేల్ఫేర్) కార్డు ఉండాలన్నారు. కార్మికులకు బార్‌బెండింగ్, మేస్త్రీ, ఎలక్ట్రికల్, ప్లంబర్, పెయింటర్ తదితర వాటిలో పదిహేను రోజుల పాటు శిక్షణ ఇస్తామని తెలిపారు. అనంతరం వారికి సర్టిఫికేట్స్ ఇస్తామని స్పష్టం చేశారు. ముందుగా శిక్షణకు వచ్చిన కార్మికులకు టీషర్ట్స్, హెల్మెట్స్ ఇవ్వడంతో పాటు, వారికి రోజుకి రూ. 3 వందలు, పదిహేను రోజుల తర్వాత రూ. 45 వందల స్టైఫండ్ ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో శిక్షకులు అపరంజికుమార్, శేఖర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను గురువారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హైదరాబాద్‌లో మండల ప్రజాప్రతినిధులకు అందజేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రామిరెడ్డి, మధవారెడ్డి తదితరులు ఉన్నారు.

దేవతలను కించపర్చిన వారిపై చర్యలు తీసుకోవాలి



సరస్వతీదేవి విగ్రహానికి పూజలు చేస్తున్న బ్రాహ్మణులు

పెద్దశంకరంపేట(మెదక్): హిందూ దేవతలను దూషించే వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం సరస్వతీదేవి విగ్రహానికి క్షీరాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సమాజం – సేవా సంస్థ అధ్యక్షుడు రామచంద్రాచారి, మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాయలగారి కృష్ణశర్మ, అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడి చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ.. ఇటీవలే అయ్యప్పపై బైరి నరేష్, సరస్వతీదేవిపై రేంజర్ల రాజేష్‌లు హిందువుల మనోభావాలు దెబ్బతినేలా నాస్తికత్వం పేరుతో అనుచిత వ్యాఖ్యలు చేశారని, వీరిపై వెంటనే ప్రభుత్వం పీడి యాక్ట్ నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు రాజేశ్వరరావు, గుడి సంతోశ్, డాక్టర్ ఫణిందర్, రంగన్న, గుడి రామన్న, వెంకటగిరి, అనంతరాజ్, అభిలాష్, సీతారామారావు, సంగన్న, రాము పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి అందరూ పనిచేయాలి



మాట్లాడుతున్న శ్రీశైలంగౌడ్

నర్సాపూర్: నియోజకవర్గంలోని బీజేపీ ముఖ్య నాయకుల సమావేశంలో నియోజకవర్గ పాలక్, మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్ పాల్గొని పలు సూచనలు చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం చేసేందుకు అందరు సమిష్టిగా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ ఇన్‌చార్జ్ గంగిరెడ్డి, నాయకులు సురేశ్, బాల్‌రెడ్డి, రఘువీరారెడ్డి, రాజేందర్, నర్సింహనాయక్, ఆంజనేయులుగౌడ్ తదితరులున్నారు.

'విద్యార్థి నాయకులకు అండగా ఉంటాం'



చేగుంట: కేలండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి



మెదక్ మున్సిపాలిటీ: కేలండర్ ఆవిష్కరిస్తున్న మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ: విద్యార్థి నాయకులకు ఎల్లప్పుడు అండగా ఉంటామని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం బీఆర్‌ఎస్‌వీ 2023 సంవత్సర క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో యువ నాయకులు పునీత్ రెడ్డి, బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్, పీఏసీఎస్ చైర్మన్ కొండల్‌రెడ్డి, పార్టీ రామాయంపేట్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మెదక్ నియోజకవర్గ అధ్యక్షులు బజారు రంజిత్, మెదక్ నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ కేలండర్ ఆవిష్కరణ

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్‌లో టీపీటీఎఫ్ 2023 సంవత్సర కేలండర్‌ను స్థానిక ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రమేశ్ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు మంగ్యానాయక్, ప్రధాన కార్యదర్శి వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్: టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర కేలండర్‌ను ఎంఈఓ బుచ్చానాయక్ గురువారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


తూప్రాన్: టీపీటీఎఫ్ కేలండర్‌ని ఆ సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫ్లోరెన్, రాష్ట్ర కార్యదర్శులు రాజేంద్రప్రసాద్, మధుసూదన్ రెడ్డి, పద్మ, సీనియర్ నాయకులు ముత్యాలు, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, జిల్లా కార్యదర్శులు పరమేశ్వర్ చారి, కిష్టయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో వంజరి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం కేలండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం, ఉపాధ్యక్షుడు వై. వెంకటేశం, నిజాంపేట వంజరి సంఘం సభ్యులు తదితరులున్నారు.

చేగుంట(తూప్రాన్): పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం నూతన కేలండర్‌ను గురువారం చేగుంటలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు శ్రీనివాస్, పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, రామకృష్ణ, రాష్ట్ర నాయకులు తదితరులు ఉన్నారు. అనంతరం చేగుంట సహకార సంఘం పాలకవర్గ సభ్యులు చైర్మన్ ఎస్ స్వామి ఆధ్వర్యంలో ఎంపీని కలిసి సంఘం భవన నిర్మాణానికి నిధులు అందించాలని కోరారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో గురువారం టీపీటీఎఫ్ కేలండర్‌ను ఎంపీపీ భాగ్యలక్ష్మి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ యాదగిరి, నోడల్ అధికారి విశ్వనాథం, శశిధర్‌రెడ్డి, టీపీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్స్ శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, ఫణింద్రచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జునస్వామి జాతర



స్వామివారి కల్యాణంలో భక్తులు

నర్సాపూర్ రూరల్: మండలంలోని గొల్లపల్లిలో వెలసిన శ్రీ కేతకి భ్రమరాంబిక మల్లికార్జున స్వామి జాతరలో భాగంగా రెండో రోజు గణపతిపూజ, సుప్రభాత సేవ, గురుపూజ, సామూహిక ఘటాభిషేకం, గండదీపాలు, దేవుడి కల్యాణం, అగ్ని గుండాలు, బోనాలు, బండ్ల ఊరేగింపు ఉంటాయన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ వాల్దాస్ మల్లేశ్, సర్పంచ్ కృష్ణ, శ్రీశైలం రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఉదయ్‌గౌడ్, గ్రామస్తులు, ఒగ్గు కళాకారులు పాల్గొన్నారు.